www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 10 సెప్టెంబర్ 2025
5
చిత్తూరు



నేడు 5కే మారథాన్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: చిత్తూరు యువత, విద్యార్థులు, రెడ్ రిబ్బన్ క్లబ్ సభ్యులు, ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్, ఎన్‌వైకె మొదలైన వారిని పాల్గొనేలా యూత్ ఫెస్ట్ కార్యక్రమాలను నిర్వహించాలని సూచించినట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. 5కె మారథాన్ (రెడ్ రన్) బుధవారం ఉదయం 5.30 నుండి ఉదయం 7.30 గంటల మధ్య 100 నుండి 150 మంది విద్యార్థులు, యువజన సమూహాలతో నిర్వహించనున్నట్లు తెలిపారు. స్థానిక పివికెఎన్ కళాశాల క్రీడా మైదానం నుండి మెసానికల్ క్రీడా మైదానం వరకు 5కే రన్ ఉంటుందని తెలిపారు.

నెట్ జీరో దిశగా 'కుప్పం'

- చెత్త సేకరణకు ఎలక్ట్రిక్, సీఎన్జీ వాహనాలు
- ఐటీసీ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన
- చెత్త నుండి సంపద సృష్టించడమే లక్ష్యం



ప్రజాశక్తి- కుప్పం: నెట్ జీరో దిశగా కుప్పం అడుగులు వేస్తోంది. ఇప్పటికే సూర్యఘర్ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని 50వేల ఇళ్లకు సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయగా తొమ్మిది వేల గృహాలకు సోలార్ విద్యుత్ పనులు శరవేగంగా జరుగుతోంది. కుప్పం నియోజకవర్గ ప్రజలకు విద్యుత్, నీటి ఆదా, పారిశుద్ధ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, చెత్త సేకరణ తదితర వాటిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఐటిసి సంస్థతో ప్రభుత్వం ఎంఓయు కుదుర్చుకుంది. ఇదే తరుణంలో సీఎన్జీ, సోలార్ వాహనాల ద్వారా ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరణకు కుప్పం మున్సిపాలిటీలో మంగళవారం శ్రీకారం చుట్టారు. ఈరోస్ కంపెనీవారు సుమారు రూ.60లక్షల విలువచేసే 20 సీఎన్జీ ఆటోలతోపాటు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో రూ.80లక్షల విలువచేసే కాంప్యాక్టర్ వాహనాన్ని కుప్పం మున్సిపాలిటీకి అందజేశారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా సిఎన్జి ఆటోల ద్వారా ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణకు కుప్పం మున్సిపాలిటీ శ్రీకారం చుట్టింది. మరో నెలరోజుల్లో కుప్పం మున్సిపాలిటీ పరిధిలో చెత్త సేకరణకు పూర్తిస్థాయిలో సిఎన్జీ వాహనాలను వినియోగించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే మున్సిపాలిటీ పరిధిలో చెత్త నుండి సంపద సృష్టించేందుకు పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడుతున్నారు.

రాష్ట్రంలోనే మొట్టమొదటగా కుప్పంలో: ఎమ్మెల్సీ శ్రీకాంత్

స్వచ్ఛ కుప్పం - స్వర్ణ కుప్పం కార్యక్రమంలో భాగంగా సిఎన్జి కంపాక్ట్ వాహనాల ద్వారా చెత్త సేకరణకు ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటిసారిగా కుప్పంలో శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. అక్టోబర్ 15 కల్లా కుప్పం మున్సిపాలిటీ పరిధిలో చెత్త సేకరణకు పర్యావరణ రహితంగా ఎలక్ట్రిక్, సిఎన్జి వాహనాలనే వినియోగించడం జరుగుతుంది. సీఎం చంద్రబాబు సూచనల మేరకు నెట్ జీరో దిశగా కుప్పం ముందుకు ముందుకు సాగుతోంది. కుప్పంను పరిశుభ్రమైన కుప్పంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. పెద్దపెద్ద కంపెనీలు వేస్ట్ మేనేజ్మెంట్‌లో చెత్త నుండి సంపద సృష్టించేందుకు ముందుకు వస్తున్నాయి.

ప్రజలు భాగస్వాములు కావాలి: కడ పీడీ వికాస్ మర్మత్

ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలి. నెట్ జీరో కార్యక్రమంలో భాగంగా కుప్పంలో అనేక విప్లవాత్మకమైన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగింది. ఇందులో సోలార్ విద్యుత్, సోలార్ పంప్ సెట్స్, సిఎన్జి, ఎలక్ట్రిక్ వాహనాల ద్వారా చెత్త సేకరణ, చెత్త నుండి సంపద సృష్టించడం తదితర కార్యక్రమాల్లో ప్రజలు స్వచ్ఛందంగా సహకరిస్తూ భాగస్వాములు కావాలి. వేస్ట్ మేనేజ్మెంట్ పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఐటిసి సంస్థ కృషి చేస్తుంది. అయితే ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సన బాధ్యత తమపై ఉందనే విషయాన్ని గుర్తించాలి. చెత్త సేకరణకు ఇంటి వద్దకు వచ్చే వాహనాల వద్దకు చెత్తను తీసుకువచ్చి ఇవ్వాల్సిన బాధ్యత ప్రజలపై ఉంది. చెత్త నుండి సంపద సృష్టించడం ద్వారా డంపింగ్ యార్డ్ ఉండదు. పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ భాగస్వామ్యంతో ఏ కార్యక్రమం అయినా విజయవంతం అవుతుంది. అందుకు కుప్పంలో చేపట్టే నెట్ జీరో కార్యక్రమాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రజలు సహకరించాలి. ఫారిన్ సిటీస్ ఎందుకు క్లీన్ గా ఉంటుందనే విషయాన్ని గమనించి ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి.

అభివృద్ధికి మూలం శుభ్రత: ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం

కుప్పంను అభివృద్ధి చేయడమటే రోడ్లు వేయడం పరిశ్రమలు తీసుకురావడం మాత్రమే కాదని అభివృద్ధికి మూలం శుభ్రత అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలని ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం పేర్కొన్నారు. కుప్పంలో పర్యాటక రంగాన్ని పెద్దఎత్తున అభివృద్ధి చేయాలని సీఎం చంద్రబాబు అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని అయితే పర్యాటక రంగం అభివృద్ధి చెందాలన్నా పచ్చదనం పరిశుభ్రత ప్రధాన పాత్ర పోషిస్తుంది. కుప్పం నియోజకవర్గంలోని 93 పంచాయతీల పరిధిలో ప్రతి ఇంటికి వెళ్లి చెత్త సేకరణ చేపట్టడం జరుగుతుంది.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శ్రీకాంత్, కడ పీడీ

యూరియా పంపిణీని పరిశీలించిన కలెక్టర్

టిడ్కో కాలనీలో పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు చేపడతాం: కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాశక్తి- పుంగనూరు: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఆర్ఎస్‌కెల ద్వారా యూరియా పంపిణీ చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. జిల్లాలో యూరియా పంపిణీలో భాగంగా మంగళవారం పుంగనూరులోని ఆర్ఎస్‌కెలు, సొసైటిలలో యూరియా పంపిణీని కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పుంగనూరు ఫారెస్ట్ గెస్ట్ హౌస్‌లో కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఆర్ఎస్‌కెల ద్వారా రైతుకు ఒక బస్తా చొప్పున యూరియా పంపిణీ చేస్తున్నామని, ఇప్పటి వరకు 18వేల మంది రైతులకు 1500 మెట్రిక్ టన్నుల పంపిణీ చేపట్టడం జరిగిందన్నారు. పలమనేరు, పుంగనూరు నియోజకవర్గంలో వరి అధికంగా పండిస్తున్న నేపథ్యంలో రైతులకు అదనంగా యూరియా బస్తాలు అవసరం అవుతున్నందున వచ్చే ఆదివారం నుండి మంగళవారం వరకు మరొక బస్తా పంపిణీకి చర్యలు చేపడతామన్నారు. జిల్లాలో ఇంకా 2 వేల మెట్రిక్ టన్నుల వరకు యూరియా నిల్వలు ఉన్నాయని, ఈ నిల్వలు మరొక రెండు నెలలకు రైతుల అవసరాలకు సరిపోతాయన్నారు. అవసరం అయితే మరిన్ని బస్తాలు జిల్లాకు తెప్పించడం జరుగుతుందన్నారు. ఆర్ఎస్‌కెలలో ఈ-కెవైసీ, బయో మెట్రిక్‌తో డిబిటి పద్ధతిలో పారదర్శకంగా యూరియా పంపిణీ చేస్తున్నామన్నారు. యూరియాతో పాటు నానో యూరియాను కూడా వాడవచ్చునని దీని పై రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. అవసరమైన చోట 20 రోజుల తరువాత మరో విడత పంపిణీ చేస్తామన్నారు. అలాగే పుంగనూరు టిడ్కో కాలనీలో మెరుగైన పారిశుధ్య నిర్వహణ చేపట్టాలని మున్సిపల్ కమిషనర్, టిడ్కో ఈఈని ఆదేశించడం జరిగిందని, ప్రతి వారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టనున్నామన్నారు. దాదాపు 300 గృహాలకు పైగా ఉండడంతో రేషన్‌షాపును ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారని, రేషన్ షాపు ఏర్పాటును పరిశీలించి చర్యలు చేపట్టాలని డిఎస్ఓను ఆదేశించడం జరుగుతుందన్నారు. పిజిఆర్ఎస్‌కు సంబంధించి జిల్లాలో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఇప్పటి వరకు అనేక ప్రదేశాలలో ప్రత్యేక పిజిఆర్ఎస్ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. వచ్చే నెల పుంగనూరులో ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం ఏర్పాటు చేసి వెబ్ ల్యాండ్ కరక్షన్, పట్టా సమస్యలు, ఇతర సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు.


ఎరువుల పంపిణీని పరిశీలిస్తున్న కలెక్టర్

ఏరియా ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు

పుంగనూరు ఏరియా ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. వార్డుల్లో పర్యటించి ఆసుపత్రిలో కల్పిస్తున్న సౌకర్యాలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులతో సమావేశం నిర్వహించి రికార్డులను పరిశీలించారు. మెడికల్ ఆఫీసర్ హరగోపాల్, వైద్యులు మధుసూదనాచారి, అనురాధ పాల్గొన్నారు.


పుంగనూరు ఆసుపత్రిలో తనిఖీలు

పలమనేరులో 30 పోలీస్ యాక్ట్ అమలు : డీఎస్పీ

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు సబ్-డివిజన్‌లో శాంతిభద్రతలు పరిరక్షణలో భాగంగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ వివిఎన్.మణికంఠ చందోలు ఆదేశాలు మేరకు పలమనేరు పోలీసు సబ్-డివిజన్ పరిధిలో మంగళవారం నుంచి ఈనెల 30వ తేదీ వరకు 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని డీఎస్పీ డేగల ప్రభాకర్ తెలిపారు. ముందస్తు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు, రాస్తా రోకోలు నిర్వహించకూడదని తెలిపారు. అలాగే సబ్ డివిజన్ పరిధిలో పలమనేరు, గంగవరం, బైరెడ్డిపల్లి, పెద్ద పంజాణి, వీకోట, పుంగనూరు, చౌడేపల్లి, సోమల, సదుం, బంగారుపాలెం 10 పోలీస్‌స్టేషన్ల పరిధిలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందన్నారు. 30 పోలీసు యాక్ట్ అమలును ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల శాంతిభద్రతల పరిరక్షణ కోసం తీసుకున్న నిర్ణయం కనుక అందరూ సహకరించాలని డీఎస్పీ విజ్ఞప్తి చేశారు.

'రణభేరి' జాతా వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- యాదమరి: విద్యారంగం సమస్యలపై ఈనెల15 నుండి 19వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న రణభేరి బైక్ జాతా కార్యక్రమంకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను మంగళవారం మండల రిసోర్స్ కార్యాలయం ముందు యుటిఎఫ్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పంటపల్లి సురేష్ మాట్లాడుతూ విద్యారంగంలో సమస్యలు పరిష్కరించకపోగా నాణ్యమైన విద్యను అందిస్తామని చెబుతూనే ప్రభుత్వ పాఠశాలల ఉండే విద్యార్థులు ప్రైవేటుకు తరలిపోయేలా కార్యక్రమాలు రూపొందిస్తున్నారు. బోధనేతర కార్యక్రమాల చుట్టూ ఉపాధ్యాయులు ఊపిరాడక చేస్తున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్నారని రణభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా సహాధ్యక్షురాలు రెహనా బేగం, జిల్లా కార్యదర్శి పంటపల్లి సురేష్, మండలం అధ్యక్షులు పార్థసారథి, మండల ప్రధాన కార్యదర్శి సర్దార్, ఎంఎస్.శేఖర్, కృష్ణయ్య, సురేష్ కుమార్, రమేష్, మూర్తి, మురళి, జ్యోతి పాల్గొన్నారు.



అన్నదాతకు యూరియా అందించాలి

- రైతు సమస్యలు పరిష్కరించాలంటూ ఆర్డీవోకు వైసిపి వినతులు


చిత్తూరులో..



పలమనేరులో..

ప్రజాశక్తి- విజయపురం (నగరి) : అన్నదాతకు వెన్నుదన్నుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉంటుందని మాజీ మంత్రి ఆర్కేరోజా అన్నారు. మంగళవారం అన్నదాత పోరు కార్యక్రమంలో భాగంగా ఆమె నగరి పట్టణ పరిధి టవర్‌క్లాక్ సెంటర్‌లోని మహానేత విగ్రహానికి పూలమాల వేసి రైతులతో కలిసి ర్యాలీని ప్రారంభించి ఆర్డీవో కార్యాలయం వద్దకు చేరుకున్నారు. రైతుల సమస్యలను పరిష్కరించాలంటూ ఆర్డీవో అనుపమకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఐదేళ్ల జగనన్న పాలనలో రైతులు ఏనాడూ సమస్యలపై రోడెక్కలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర పాలనలో రైతులు అష్టకష్టాలు అనుభవిస్తున్నారన్నారు. పొగాకు, మిర్చీ, మామిడి, ఉల్లిరైతులు గిట్టుబాటు ధర లేక రోడ్డెక్కితే నేడు రాష్ట్రంలోని రైతులందరూ ఎరువులు, యూరియా లేక రోడ్డెక్కే పరిస్థితి వచ్చిందని వారికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా నిలబడుతోందన్నారు. ఎరువులు, యూరియా పుష్కలంటే ఉంటే రైతులు మండుటెండల్లో ఎందుకు క్యూలో నిలబడతారన్నారు. రైతుసంక్షేమ ప్రభుత్వమంటే సమస్యలపై రోడ్డెక్కిన రైతును బెదిరించడమేనా ? అని ప్రశ్నించారు. చంద్రబాబు, పవన్‌లకు రైతు సంక్షేమం పట్టకపోవడమే ఈ పరిస్థితికి కారణమన్నారు.

కుప్పం: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని, కనీసం రైతులకు సబ్సిడీ యూరియాలు కూడా సక్రమంగా పంపిణీ చేయాలని దుస్థితి నెలకొందని చిత్తూరు ఎమ్మెల్సీ, వైసిపి కుప్పం ఇంచార్జ్ భరత్ మండిపడ్డారు. వైసిపి అన్నదాత పోరు కార్యక్రమంలో భాగంగా వైసిపి శ్రేణులతో కలిసి ర్యాలీగా వెళ్లి ఆర్డీవో శ్రీనివాస రాజుకు వినతిపత్రం అందజేశారు. వైసిపి రైతు పక్షాన ఎలాంటి పోరాటానికైనా సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. రైతులకు సరిపడా సబ్సిడీ యూరియాను అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై లేదా అంటూ ప్రశ్నించారు. మండలాధ్యక్షులు హెచ్‌యం.మురుగేష్, కొడండరెడ్డి, కౌన్సిలర్లు మణి, మునిరాజు, విజయకుమార్ పాల్గొన్నారు.

చిత్తూరు అర్బన్: రైతులకు యూరియా కొరతపై అన్నదాత పోరు నిరసనకు వైసిపి పిలుపునిచ్చింది. ఆర్డీవో కార్యాలయం ఎదుట భారీగా పోలీసులు మోహరించారు. పోలీస్ ఆంక్షలు మధ్య గంగినేని చెరువు నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు వైసిపి శ్రేణులు నిరసన ర్యాలీ నిర్వహించి ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం ఆర్‌డివోకి వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా వైసిపి చిత్తూరు నియోజకవర్గ ఇన్చార్జి ఎంసీ విజయానందరెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి, పూతలపట్టు ఇన్చార్జి సునీల్ కుమార్, జీడీ నెల్లూరు ఇన్చార్జి కృపారాణి పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని, టిడిపి నాయకులు బ్లాక్ మార్కెట్లో యూరియాను అమ్ముకోవడంతోనే కొరత ఏర్పడిందన్నారు. మాజీ ఎమ్మెల్యే లలిత కుమారి, డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్, మొదిలియా సంఘం అధ్యక్షులు జ్ఞాన జగదీష్ పాల్గొన్నారు.

పలమనేరు: పలమనేరులో అన్నదాత పోరు కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జడ్పీ ఛైర్మన్ జి.శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ పాల్గొన్నారు. ఈసందర్భంగా పెద్దఎత్తున వైసిపి స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్‌డివోకి వినతిపత్రం అందించారు. యూరియనా కొరత లేకుండా చూడాలని, రైతులకు ఇబ్బంది లేకుండా సరిపడా యూరియా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

లేబర్ బడ్జెట్‌లో పురోగతి సాధించకుంటే చర్యలు తప్పవు: పీడీ

ప్రజాశక్తి- చిత్తూరు (యాదమరి): మండలాలకు కేటాయించిన 2025-26 ఆర్థిక సంవత్సరం లేబర్ బడ్జెట్లో పురోగతిని సాధించకుంటే అసిస్టెంట్ ప్రోగ్రాం అధికారులపై చర్యలు తప్పవని చిత్తూరు జిల్లా ఉపాధి హామీ పథక సంచాలకులు రవికుమార్ హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ సముదాయంలోని డ్వామా కార్యాలయంలో ఏపీఓలతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. పీడీ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో చిత్తూరు జిల్లా లేబర్ బడ్జెట్ పురోగతిలో రాష్ట్రంలో ప్రస్తుతం 26వ స్థానంలో ఉందని దీనిని మొదటి స్థానం తీసుకువచ్చే విధంగా జిల్లాలోని అన్ని మండలాల ప్రోగ్రాం అధికారులు ఉపాధి కూలీలు, శ్రామికులకు అవగాహన కల్పించి ఉపాధి పనులను చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. వ్యవసాయ పొలాలు ఉన్న ప్రతి రైతుకి వారికి కావలసిన పనులు విరివిగా కల్పించి తద్వారా రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందించాలన్నారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్క ఉపాధి కుటుంబానికి విరివిగా పనులు కల్పించేలా క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని ఆరు మండలాలైన చిత్తూరు, నింద్ర, చౌడేపల్లి, ఐరాల, సదుం, మండలాల్లో 30 శాతానికి లోపు ఉపాధి పనులు చేపట్టడంతో సమస్య ఏపివులపై పీడీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి ప్రోగ్రామ్ అధికారులపై శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం భూగర్భ జలాలు పెంచేందుకు మొదటి విడతగా 14 మండలాలను ఎంపిక చేసిందని అందులో రెండు రెవెన్యూ గ్రామాలవారీగా నీటి నిల్వ కుంటలను ఏర్పాటు చేసేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఆ గ్రామాల్లో ఎక్కడ నీటినిల్వ సామర్థ్యం చేపట్టవచ్చును ఆ ప్రదేశాల్లో ఫారం పాండ్, క్యాటిల్ ఫండ్స్, దగవుట్ ఫాంట్స్, చిన్న నీటి కుంటలు, పెద్ద నీటిని కుంటలు, చెరువులలో పూడికతీత, ఫీడర్ చానల్స్, పంట కాలువలు మొదలైన నీటి సంరక్షణ పనులను ఉపాధి కూలీల ద్వారా విడివిగా చేపట్టాలని శ్రామికుల సంఖ్య పెంచే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. రెండవ విడతలు అన్ని మండలాల్లో నీటి సంరక్షణ పనులు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని వాటికి తగిన అంచనాలు తయారు చేయాలని కోరారు. ఈ ఆర్థిక సంవత్సరం రైతులకు మంజూరైన వివిధ రకాల పండ్ల తోటల చెట్లు నాటే కార్యక్రమాన్ని ఈ నెల చివరి లోపు 100శాతం పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో మొదటి విడత మంజూరైన మినీ గోకులాలను పూర్తి చేయాలని వచ్చేసిన వెంటనే బిల్లులు అప్లోడ్ చేయాలని సూచించారు. జిల్లాలో అవెన్యూ ,బ్లాక్ ప్లాంటేషన్, పల్లెవనాలు, చెట్లు పెంచే కార్యక్రమాన్ని వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. మండలాల పరిధిలోని క్షేత్రస్థాయి సిబ్బంది గ్రామాల్లో రైతులు కూలీలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందించి తద్వారా వారిని ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా రైతులుగా అవగాహన కల్పించి వారి కావలసిన పనులు కల్పించాలన్నారు. ఉపాధి పనుల్లో క్షేత్రస్థాయిలో నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

హైరిస్క్ గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డిటి సుధారాణి ఆధ్వర్యంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం జననీ సురక్ష యోజన కన్వరజెన్స్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈసమావేశంలో డిఎంహెచ్ఓ మాట్లాడుతూ హైరిస్క్ గర్భిణులను త్వరితగతిన నమోదు చేసి వారికి ఇవ్వవలసిన అన్ని రకాల సేవలను ఇస్తూ ప్రతి కాన్పు గవర్నమెంట్ ఆసుపత్రిలో జరిగేటట్లు చూసి ప్రతి ఒక్కరికి జెఎస్‌వై పేమెంట్ అర్బన్ రూ.800లు రూరల్ రూ.1000లు డిబిటి ద్వారా ఇవ్వాలన్నారు. అలాగే ఎన్.హెచ్.ఎం ఫండ్స్‌పై సమీక్షించారు. మాతా శిశు మరణాలు లేని సమాజ స్థాపనకు కృషి చేయాలన్నారు. డిసిహెచ్ఎస్ డాక్టర్ పద్మాంజలి, డాక్టర్ ఉషశ్రీ, రోజారాణి, రామ్మోహన్, జిల్లా ఆసుపత్రి, ఏరియా ఆసుపత్రి, సిహెచ్‌సి సూపరింటెండెంట్లు, వైద్యులు, డీఈవోలు పాల్గొన్నారు.

విజన్ కలిగిన నాయకుడు చంద్రబాబు: ఎమ్మెల్యే

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: సుమారు నాలుగు లక్షల మందికి శిక్షణ ఇచ్చి, వేల సంఖ్యలో యువతకు ఉద్యోగ కల్పన చేసిన స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టుల విషయంలో నాటి వైసిపి సర్కార్ అక్రమంగా కేసులు నమోదు చేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టు చేసిన చీకటి రోజులకు రెండేళ్లు పూర్తయ్యాయని, అరెస్టును రాష్ట్ర ప్రజలు తీవ్రంగా ఖండించారని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మంగళవారం ఒక ప్రకటనలో గుర్తు చేశారు. దేశంలోనే విజన్ కలిగిన నాయకుడు చంద్రబాబు మాత్రమేనని.. ఏపీకి బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండి.. అభివృద్ధి పథంలో నడిపించే శక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి మాత్రమే ఉందన్నారు. రాష్ట్ర ప్రజలు 2024 ఎన్నికల్లో చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానికి అత్యధిక మెజారిటీతో విజయాన్ని కట్టబెట్టారన్నారు. చంద్రబాబుపై అక్రమ కేసు పెట్టి అరెస్ట్ చేసిన వైసిపికి గట్టిగా బుద్ధి చెప్పి.. 11 స్థానాలకే పరిమితం చేశారన్నారు. రైతులకు అవసరమైన యూరియాను తెప్పించి ఇస్తున్నా.. వైసిపి నాయకులు డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు.

నేడు సింఘాల్ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి - తిరుమల: తిరుమల తిరుపతి దేవస్థానం 34వ ఈవోగా బుధవారం అనిల్‌కుమార్ సింఘాల్ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఉదయం 11 గంటలకు శ్రీవారిని దర్శించుకుని, అనంతరం అధికారికంగా బాధ్యతలు స్వీకరించనున్నారు. గతంలో 3ఏళ్ల ఐదు నెలల పాటు ఈవోగా పనిచేసి పలు సంస్కరణలు తీసుకొచ్చి ప్రశంసలు అందుకున్న అనుభవం సింఘాల్‌కు ఉంది. స్లాటెడ్ సర్వదర్శనం, శ్రీవాణి ట్రస్ట్, నారాయగిరి గార్డెన్స్‌లో షెడ్స్ నిర్మాణం, టీటీడీలో ఈ-ఫైలింగ్ విధానం, గరుడవారధి పనులు సింఘాలే ప్రారంభించారు. టీటీడీ చరిత్రలో రెండవసారి ఈఓ గా పని చేసే అవకాశం సింఘాల్ కు దక్కింది.


టీటీడీ పాలకమండలి సమావేశం రద్దు

ఈఓ శ్యామలరావు బదిలీతో బుధవారం జరగాల్సిన బోర్డు సమావేశంతో పాటు మంగళవారం జరగాల్సిన విభాగాధిపతుల సమీక్షా సమావేశం రద్దయ్యింది. 700 వేదపారాయణదారుల భర్తీ ప్రక్రియను తాత్కాలికంగా నిలుపుదల చేశారు. నియామకాల ప్రక్రియలో సంబంధిత అధికారులు అవకతవకలకు పాల్పడినట్లు విజిలెన్స్ నివేదిక తేల్చింది. ఈ నేపథ్యంలో ఛైర్మన్ బిఆర్ నాయుడు ఆదేశాలతో అర్హులైన బ్రాహ్మణులకు న్యాయం జరిగేలా త్వరలో పారదర్శకంగా వేదపారాయణదారుల పోస్టులను భర్తీ చేస్తామన్నారు.

భక్తుల సేవ సంతృప్తినిచ్చింది : జె.శ్యామలరావు

శ్రీవారి భక్తుల సేవలో తరించడం సంతృప్తినిచ్చిందని బదిలీపై వెళుతున్న ఈవో జె.శ్యామలరావు అన్నారు. టిటిడి పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో మంగళవారం సాయంత్రం ఆయనకు సన్మాన సభ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జె. శ్యామల రావు మాట్లాడుతూ తన కాలంలో చాలా దూరదష్టితో విధానపరమైన పటిష్ట నిర్ణయాలు తీసుకుని అమలు చేశామన్నారు. టిటిడి అంటే మినీ గవర్నమెంట్ అని, తిరుమలలో భక్తుల సౌకర్యాలు ఓ వైపు, స్థానిక ఆలయాల అభివద్ధి కార్యక్రమాలు మరోవైపు, ఈ రెండు అంశాలపై ప్రత్యేక దష్టి పెట్టామన్నారు. తనకు నిత్యం పనిచేయడం మాత్రమే తెలుసునని, ప్రచారం చేసుకోవడం తక్కువ అని చెప్పారు. భక్తులు స్వయంగా తమకు అందుతున్న సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేయడంపై ఆనందంగా ఉందన్నారు. భక్తుల నుండి అభిప్రాయ సేకరణ స్వయంగా చేపట్టి, లోపాలను సవరించుకుంటూ, మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఉద్యోగుల సహకారం మరువలేనిదన్నారు. వచ్చే 25 సంవత్సరాలను దష్టిలో పెట్టుకుని భక్తులకు అన్నప్రసాదాలు, లడ్డూ ప్రసాదాల నాణ్యతగా ఉండేలా పటిష్ట వ్యవస్థలను తీసుకువచ్చామన్నారు. అంతకుముందు టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి మాట్లాడుతూ ఏడాది కాలంలో చాలా సంస్కరణలు తీసుకువచ్చారన్నారు. చాలా జఠిల సమస్యలను కూడా సమిష్టిగా హ్యాండిల్ చేసేందుకు శ్యామలరావు చేసిన కషి మరువలేనిదన్నారు.


టిటిడి సివిఎస్వో మురళీకష్ణ మాట్లాడుతూ టిటిడిలో భద్రతాపరంగా ప్రత్యేక దష్టి పెట్టి భక్తులకు రక్షణ కల్పించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేశారన్నారు. టిటిడిలో దళారి వ్యవస్థను కట్టడి చేసేందుకు విజిలెన్స్ విభాగాన్ని నిత్యం పర్యవేక్షించారన్నారు. టిటిడి ఎఫ్ ఏ సీఏవో ఓ. బాలాజీ మాట్లాడుతూ, టిటిడిలో కియోస్క్ యంత్రాలను తీసుకువచ్చి ఆదాయాన్ని పెంచేందుకు చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఈ విధానం టిటిడిలో తొలిసారి అమలు చేశారన్నారు. టిటిడి సీఈ టివి సత్యనారాయణ పాల్గొన్నారు.


శ్యామలరావును సత్కరిస్తున్న టిటిడి అధికార యంత్రాంగం

జనవరిలో 'స్థానిక' సమరం

నాలుగు దశల్లో పోలింగ్

షెడ్యూల్ విడుదల చేసిన ఈసీ



ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో: 'స్థానిక' ఎన్నికలకు సమయం ఆసన్నమయ్యింది. రాష్ట్రంలో నాలుగు దశల్లో పోలింగ్ నిర్వహించనున్నట్లు ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని ఈ మేరకు షెడ్యూల్‌ను మంగళవారం ప్రకటించారు. ఈవిఎంలపై వివాదం చెలరేగుతున్న నేపథ్యంలో ఈవిఎంలతోనా, బ్యాలెట్లతోనా అనేది కేంద్ర ఎన్నికల కమిషన్‌తోనూ, రాష్ట్ర ప్రభుత్వంతోనూ సంప్రదించనున్నట్లు చెప్పారు. జనవరిలోనే నోటిఫికేషన్ విడుదల చేసి, అదే నెలలో ఫలితాలను వెల్లడించనున్నట్లు పేర్కొన్నారు. తిరుపతి జిల్లాలో 34 మండలాలకు సంబంధించి 822 పంచాయతీలు ఉన్నాయి. ఒక మున్సిపల్‌కార్పొరేషన్, ఐదు మున్సిపాలిటీలు ఉన్నాయి. చిత్తూరు జిల్లాలో 31 మండలాల్లో 697 పంచాయతీలు ఉన్నాయి. చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు నాలుగు మున్సిపాలిటీలు ఉన్నాయి. 2025, అక్టోబర్ 15 లోపు వార్డుల పునర్విభజన, రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి కానుంది. అక్టోబర్ 16 నుంచి నవంబర్ 15లోపు వార్డుల వారీగా ఓటర్ల జాబితా సిద్ధం చేసి ప్రచురించాల్సి ఉంది. నవంబర్ 1-15లోపు ఎన్నికల అధికారుల నియామకం జరగాలి. నవంబర్ 16 నుంచి 30లోగా పోలింగ్‌కేంద్రాల ఖరారు, ఈవిఎంలు సిద్ధం చేయడం, సేకరణ వంటివి పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. డిసెంబర్ 15లోపు రిజర్వేషన్లు ఖరారు కానున్నాయి. అదే నెలలో చివరి వారంలో పలు రాజకీయ పార్టీలతో ఎన్నికల అధికారులు సమావేశం నిర్వహించనున్నారు. 2026, జనవరి నెలలో ఎన్నికల నోటిఫికేషన్ జారీ అవుతుందని, అదే నెలలో ఎన్నిక, ఫలితాలు విడుదల కానున్నాయి.



ఆర్‌టిసి బస్టాండులో బస్సులు లేక ఎదురుచూస్తున్న ప్రయాణికులు

ఆర్‌టిసి బస్సులు లేక అవస్థలు

- ముఖ్యమంత్రి సమావేశానికి తరలింపు
- ప్రయాణికులు, విద్యార్థులు, ఉద్యోగుల అవస్థలు

ప్రజాశక్తి -పలమనేరు: పలమనేరు ఆర్‌టిసి బస్టాండులో బస్సులు లేక ప్రయాణికులు, ఉద్యోగులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇటు విద్యార్థులు బడి వేళలకు పాఠశాలలకు చేరుకోలేకపోతున్నారు. ఉద్యోగులు పని వేళకు వెళ్లలేక నానా అవస్థలు పడుతున్నారు. ప్రయాణికుల పరిస్థితి ఇక వర్ణనాతీతంగా మారింది. దూరం ప్రాంతం పల్లెల నుండి పట్టణాలకు వచ్చిన మహిళలు, ప్రయాణికులు సాయంత్రం వేళ తిరిగి ఇంటికి వెళ్లేందుకు బస్సులు లేక ఆందోళనకు గురయ్యారు. ఎలా వెళ్లాలో తెలియక అయోమయంలో పడ్డారు.

ముఖ్యమంత్రి సమావేశానికి తరలింపు

ఆర్టీసీ బస్సులు ముఖ్యమంత్రి సమావేశానికి తరలించడంతో ప్రయాణికులు బస్సులు చాలక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై పలమనేరు డిపో మేనేజర్ స్వామిని విచారించగా పలమనేరు డిపోలో 59 బస్సులలో 41 బస్సులను రేపు అనంతపురం జిల్లాలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి సమావేశానికి తరలించామని పేర్కొన్నారు. ఈ కారణంగా మంగళ, బుధవారాల్లో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పవని తెలిపారు.



బదిలీ అయిన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

ఉపాధ్యాయులకు ఘన సన్మానం

ప్రజాశక్తి -కుప్పం: కుప్పం మండలం డీకే పల్లి ఎంపీపీ పాఠశాలలో పనిచేసే బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. డీకే పల్లి ఎంపీపీ పాఠశాలలో పిఎస్ హెచ్‌ఎంగా పనిచేసే గర్ల్స్ హైస్కూల్ హెచ్‌ఎంగా బదిలీపై వెళ్లిన అమర జ్యోతి, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన పిఎస్ హెచ్‌ఎం రవీంద్రనాయుడు, ఉపాధ్యాయురాలు సరళ, రామచంద్ర, రామ సుబ్రహ్మణ్యంను ఘనంగా సత్కరించారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులకు ఎంతో స్ఫూర్తిగా నిలిచిన గురువులను సత్కరించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని పాఠశాల ఉపాధ్యాయులు కేశవులు, శ్రీరాములు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు మంజు, హరి, విద్యార్థులు పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు



ప్రజాశక్తి - రొంపిచర్ల : రొంపిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆసుపత్రి ప్రధాన వైద్యులు డాక్టరు దినేష్ కుమార్ నాయక్ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు, ల్యాబ్ పరీక్షలు చేశారు. వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో అమ్మణ్ణి సిహెచ్‌ఓ, రాజేశ్వరి మండల ఆరోగ్య విద్యాధికారిణి, పంకజం హెల్త్ సూపర్ వైజర్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



రవీంద్రారెడ్డిని సన్మానిస్తున్న టిటిడి అదనపు ఈవో వెంకయ్య చౌదరి

కాపుపల్లి రవీంద్రా రెడ్డికి ఘన సన్మానం


ప్రజాశక్తి-పలమనేరు:

తిరుమల తిరుపతి దేవస్థానానికి కూర గాయలను ఉచితంగా సరఫరా చేసే చిత్తూరు జిల్లా పలమనేరుకు చెందిన కాపు పల్లి రవీంద్రారెడ్డిని తిరుమల తిరుపతి దేవస్థానం అదనపు ఈవో వెంకయ్య చౌదరి ఘనంగా సన్మానించారు. ఈనెల 24వ తేదీ నుండి ప్రారంభం కానున్న బ్రహ్మోత్సవాలలో నాణ్యమైన కూరగాయలను సరఫరా చేయాలని కోరారు. అనంతరం వీరికి దర్శన ఏర్పాటు చేసి తీర్థ ప్రసాదాలను అందించారు.

స్మార్ట్ దోపిడీ!

- విద్యుత్ ఛార్జీల భారం
- ఒక విద్యుత్ లైట్‌కు రూ.391 బిల్లు
- వినియోగదారులు లబోదిబో
- సమాధానం చెప్పలేని స్థితిలో అధికారులు

ప్రజాశక్తి- వెదురుకుప్పం: స్మార్ట్ విద్యుత్ మీటర్ల ఏర్పాటుతో విద్యుత్ ఛార్జీలు వినియోగదారుల వీపును విమానం మోత మోగిస్తున్నాయి. పాడి పశువులు మేపేందుకు పొలం వద్ద ఏర్పాటు చేసుకున్న షెడ్‌కు ఒక లైటు వెలిగించినందుకు నెల బిల్లు 391 రూపాయలు రావడంతో రైతు ఆందోళన చెందుతున్నాడు. దీనిపై విద్యుత్ అధికారులను ప్రశ్నిస్తే ఎలాంటి సమాధానం చెప్పలేని స్థితిలో వున్నారని పేర్కొంటుండడం గమనార్హం. స్మార్ట్ మీటర్లు ఏర్పాటుతో ఒక లైట్‌కే ఇలా విద్యుత్ ఛార్జీ వసూలు చేస్తే భవిష్యత్తులో లైట్లు వెలిగించలేని దుస్థితి వచ్చి అంధకారంలో గడపాల్సి వస్తుందని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.



రైతు సెల్‌కు అందిన సమాచారం

ప్రజాశక్తి- వెదురుకుప్పం: చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గం పరిధిలోని వెదురుకుప్పం మండలం, మాంబేడు గ్రామంలో ఓ రైతు మోహన్‌రెడ్డి తన పొలం వద్ద అవులు మేపేందుకు ఏర్పాటు చేసుకున్న చిన్న షెడ్‌కు ఓ లైటు వుంది. సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు పొలం వద్ద ఆ రైతు వుంటానని తెలిపాడు. షెడ్‌కు సర్వీస్ నెంబర్ 563422001003 తో విద్యుత్ కనెక్షన్ వుందని, ఇటీవల నూతనంగా విద్యుత్ మీటర్ బిగించుకున్నప్పుడు తనకు వంద రూపాయలు లోపే విద్యుత్ బిల్లు వచ్చేదని అది రాను రాను బిల్లు పెరిగిపోతోందన్నారు. గతంలో వున్న విద్యుత్ మీటరును ఇటీవల మార్చారని ఆ తర్వాత విద్యుత్ బిల్లు అధికంగా వస్తోందని వాపోయాడు.

ఒక విద్యుత్ లైట్‌కు రూ.391 బిల్లు

రెండు నెలల క్రితం ఒక్క లైటుకు వంద, రెండు వందల రూపాయల లోపు వచ్చేదని ఈ నెల 391 రూపాయలకు పెరిగిందని తెలిపాడు. ఈ విషయం తెలిపేందుకు కరెంటు బిల్లుతో కార్వేటినగరం విద్యుత్ కార్యాలయానికి వెళ్లి ప్రశ్నిస్తే అధికారులు చెప్పే సమాధానంతో నిర్ఘాంతపోయానని రైతు తెలిపాడు. ఈ సెప్టెంబర్ నెల 91 యూనిట్లకు రూ.391 బిల్లు వచ్చిందని తన సెల్‌కు మెసేజ్ వచ్చిందని రైతు తెలిపాడు. ఇలా తమ గ్రామంలో ఇలాంటి పరిస్థితి ఎదురైన వారు ఇంకా ఎందరున్నారో అని ఆందోళన వ్యక్తం చేశాడు. అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని కోరాడు.

ఏమి చేయలేము.. బిల్లు చెల్లించాల్సిందే..

మేము ఏమి చేయలేము.. బిల్లు ఎంత వచ్చినా చెల్లించాల్లించాలి..

- విద్యుత్ అధికారి, కార్వేటినగరం

గురువు సమాజానికి మార్గదర్శి: ఎంఈవో

ప్రజాశక్తి-కార్వేటినగరం : సమాజానికి దిశా నిర్దేశం చేసేది గురువులేనని మండల విద్యాశాఖ శాఖ అధికారులు విజయ్ కుమార్, మనోజ్ కుమార్ పేర్కొన్నారు. కార్వేటినగరం మండలం హిందూ ముస్లిం కళ్యాణ మండపంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్క రించుకొని ఉపాధ్యాయులు గురుపూజోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నత వ్యక్తిత్వం వున్న పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యా యులపై ఉందన్నారు. ఉపాధ్యాయు నిగా, ఉప రాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా పనిచేసిన సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం ఉపాధ్యాయ దినోత్సవం జరుపు కుంటున్నామన్నారు. గురువును మించిన వృత్తి లేదని ఏ స్థానంలో ఉన్నా గురువు దగ్గర చదువుకున్న వారేనని గురువులకు ఎప్పుడు రుణపడి ఉండాలని తెలిపారు. అనంతరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన చంద్రశేఖర్, గీతా, దాము ఘనంగా సన్మానించారు. అనంతరం మండల ఉత్తమ ఉపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది, ఉద్యోగ విరమణ పొందిన ఉపా ధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో ప్రధానో పాధ్యాయులు కోటేశ్వరరావు, నాధమునిరెడ్డి, చంగల్ రాజు, మోహ న్, కుమా రి, ఎస్టీ యూ నాయ కులు, యుటి ఎఫ్, పిఆర్‌టి యు, ఏపీటీ ఎఫ్, వివి ధ సంఘ నాయ కులు ఆటలు పోటీ నిర్వ హించి గెలు పొంది న వారికి బహుమతి ప్రదానం చేశా రు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం



పిహెచ్‌సిలో అన్నదానం చేస్తున్న దాతలు

పిహెచ్‌సిలో అన్నదానం

ప్రజాశక్తి- గంగాధర నెల్లూరు: మండలంలోని గంగాధర నెల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం విఎం కేశవరెడ్డి మెమోరియల్ ఫౌండేషన్, రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో మంగళవారం రోగులకు అన్నదానం నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు, గర్భిణులకు, రోగులకు అన్నదానం చేస్తున్నామని రెడ్ క్రాస్ మండల ఛైర్మన్ పాపిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన డాక్టర్ ప్రవీన్ హెల్త్ డిపార్టుమెంట్ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ కృష్ణయ్య, రెడ్ క్రాస్ మండల ప్రెసిడెంట్ పాపిరెడ్డి, సూపరువైజర్ భగవతి, పీహెచ్‌సీ సిబ్బంది



నానో యూరియా వాడకంపై అవగాహన

ప్రజాశక్తి-తవనంపల్లి: తవణంపల్లి మండ లం వ్యవ సాయ అధికారి జిప్రవీణ్ ఆధ్వ ర్యం లో నల్లిసెట్టి పల్లి, టి పుత్తూరు రైతు సేవ కేంద్రంలో రైతులకు మంగళవారం అవగాహన నిర్వహించారు. పంటలకు అధిక యూరియా వాడకం వల్ల పంటలలో చీడ పీడలు ఉధృతి ఎక్కువవడం, వాటిని నివారణకు మందులు స్ప్రే చేయాల్సి వస్తుందన్నారు. సేంద్రీయ ఎరువులు, పచ్చి రొట్టె ఎరువులు, జీవన ఎరువుల వాడకం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. నానో యూరియా వాడకం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. 4 మిల్లీ లీటరు నానో యూరియా ను ఒక లీటరు నీటిలో కలిపి వాడడం వల్ల ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. 45 కేజీఎస్ యూరియా వాడకం వల్ల ఎంత ప్రయోజనం ఉంటుందో 500 మిల్లీ లీటరు నానో యూరియా వాడకం వల్ల అంతే ప్రయోజనం ఉంటుంద న్నారు. ఈ కార్యక్రమంలో రైతుసేవ కేంద్రం ఏ ఈ ఓ వందన, లేశ్మ, తేజస్వనీ ఎంపీఈవో జ్యోతి, రైతులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం: ఆర్‌డీవో



మాట్లాడుతున్న ఆర్డిఓ శ్రీనివాసరాజు

ప్రజాశక్తి -కుప్పం: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని బాల్యవివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని కుప్పం ఆర్డిఓ శ్రీనివాసరాజు పేర్కొన్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కుప్పం మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల పరిషత్, రెవెన్యూ, ఐసిడిఎస్ సిబ్బందికి బాల్యవివాహాలు, పోక్సో యాక్ట్, చైల్డ్ రిలేటెడ్ యాక్ట్‌పై అవగాహన నిర్వహించారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రత్యేక కార్యాచరణను రూపొందిం స్తామన్నారు. 18 ఏళ్లలోపు చిన్నారులకు వివాహం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చిన్నారులపై అఘా యిత్యాలకు పాల్పడితే పోక్సో చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాల్య వివాహాలు, చిన్నా రులపై అఘాయిత్యాలు, లింగ నిర్ధారణ పరీక్షలు, అబార్షన్లు తదితర వాటికి ఎవరైనా పాల్పడితే 1098 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. 1098 టోల్ ఫ్రీ నెంబరుపై మారుమూల గ్రామీణ ప్రజలకు సైతం అవగాహన కల్పించేందుకు సిబ్బంది కృషి చేయాలన్నారు. చిత్తూరు జిల్లాలో లింగ నిష్పత్తిలో భారీ వ్యత్యాసాలు ఉన్నాయని వెయ్యి మంది మగవారికి నగరిలో అత్యల్పంగా 873, పలమనేరులో 894, కుప్పంలో 904, చిత్తూరులో 912 లింగ నిష్పత్తిగా ఉండడం ఆందోళన కలిగిస్తోం దన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టరు సుబ్రహ్మణ్యం డిసిపిఓ, డియంఓ జయరాం నాయుడు, వెంకటేశులు, శివ శంకర్, రాధారాణి, నాగమణి, చందు రాణి, తహశీల్దారు చిట్టిబాబు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, సిడిపిఓలు, సూపరువైజర్లు పాల్గొన్నారు.

పంచాయతీ పురోగతిపై శిక్షణ



పంచాయతీ పురోగతి ప్లానింగ్ శిక్షణలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

ప్రజాశక్తి -విజయపురం :మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ పురోగతి సూచిక 2.0 వెర్షన్‌పై సర్పంచులకు, ఎంపీటీసీలకు, అన్ని గ్రేడ్ల కార్యదర్శు లకు, మండల పరిధి అధికారులకు, ఎంపీడీవో యంవి రాజేంద్రన్ ఆధ్వర్యంలో మంగళవారం శిక్షణ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందులో భాగంగా అర్జిఎస్‌ఏ యాన్యువల్ యాక్షన్ ప్లాన్ 2025 -26పై అవగాహన కల్పించారు. పిఎఐ పోర్టల్ ద్వారా గ్రామ పంచాయతీల అభివృద్ధి, వాటి సరళీకృత ఆర్థిక విధానాలు క్షుణ్ణంగా వివరించారు. పర్యావరణాన్ని పరిరక్షించే విధంగా మన పథకాలు ఉండాలన్నారు. అందరికి సురక్షితమైన మంచినీటి సరఫరా గ్రామాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించేందుకు, గ్రామాలలో పేదరిక నిర్మూలన కోసం మొత్తం లక్ష్యాల సాధన విధానాలను కూడా మనం ప్రవేశ పెట్టుకున్నామన్నారు. దీంతో సమసమాజ స్థాపన సాధ్యమవుతుందని ఆయన వివరించారు. 'ముందు విద్య కోసం మనబడి మన ఊరు' అభివృద్ధికి ప్రతి ఒక్కరూ నడుం కట్టాలని ఆయన కోరారు. అనంతరం ప్రజాప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు పలు సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ సుజాత, పీహెచ్‌సి సూపరువైజర్ చంద్రమోహన్, ఏపిఎం సురేష్, అంగన్‌వాడీ సూపరువైజర్ లక్ష్మి, సర్పంచులు, ఎంపిటీసీలు, పంచాయతీ కార్యదర్శిలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ గైర్హాజర్

ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ గిరీష్ ఈ కార్యక్రమానికి హాజరు కాలేదు.. చివరగా శిక్షణ ముగిసే సమయంలో నామ మాత్రంగా వచ్చి ఫొటోలకు మాత్రమే పరిమితమయ్యారనే విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి.

గంగవరం: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన సదస్సు నిర్వహించినట్లు ఎంపీడీవో సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతనంగా మంజూరై పంచాయతీలో కేటాయించిన నిధుల ఉపయోగంలోకి తేవాల్సిన కార్యక్రమాలు గురించి వివరించారు. పంచాయతీలలో అన్ని శాఖలకు సంబంధించి నివేదికలు తయారుచేసి స్థానిక ఎంపీడీవో కార్యాలయానికి చేరవేయాలని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు సర్పంచులు ఎంపిటీసీలు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి: మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం పంచాయతీ పురోగతిపై ఒక రోజు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేంద్ర బాలాజీ మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధి, పంచాయతీల ప్రగతి సూచికల అమలు పద్ధతులు, పర్యవేక్షణ విధానాలపై అవగాహన కల్పించడానికి ఈ శిక్షణా ఎంతో ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో పొందిన శిక్షకులు విజయ, రాము, గణేష్ రిసోర్స్ పర్సన్‌లుగా వ్యవహరించి, పంచాయతీ పురోగతి సూచికల అంశాలను సమగ్రంగా వివరిస్తూ శిక్షణఇచ్చారు. ఈ కార్యక్రమంలో పరిపాలనా ధికారి ఆనందబాబు, ఉప మండల అభివృద్ధి అధికారి నాగర్జున రెడ్డి, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టరు వెంకట సాయి, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, ఏపీవో హరినాథ్ , ఏపీఎం లలిత, ఎం ఆర్ సి సురేష్ బాబు, జూనియర్ అసిస్టెంట్ బాలాజీ, మండలంలోని ఎంపీటీసీ, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

మంగళ పత్రికకు మంచి గుర్తింపు

సర్పంచ్ కుప్పలపల్లి మురళి

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: మంగళ విద్య వాణి పత్రికకు మంచి గుర్తింపు లభించిందని సర్పంచి కుప్పాలపల్లి మురళి అన్నారు. మంగళవారం మండలంలోని మంగళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళ విద్యావాణి 36వ సంచిక ఆవిష్కరణ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో గత ఏడు సంవత్సరాలుగా విద్యార్థుల అభివృద్ధి కోసం పూర్వ ఉపాధ్యాయులు మంగళ విద్యావాణి సంచికను ప్రారంభించి ఉత్తమ ఫలితాలు సాధించారని సంచిక వెలవడంతో యు ఎస్ ఏ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులు స్థానం సంపాదించిందని ఈ ఘనత పూర్వ ప్రధానోపాధ్యాయులు అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు సాధించిందన్నారు. ఈ సంచికను వెలువడేందుకు సహకరించిన నలగం పలికి చెంది న ధరణి ప్రసాద్‌కు ధన్య వాదాలు తెలిపా రు. ప్రధా నోపాధ్యా యురా లు రాజ్యలక్ష్మి మాట్లాడుతూ గతసంవత్సరం పాఠశాల లోని ఉపాధ్యాయులు అందరూ బదిలీపై వెళ్లిన విద్యార్థులకు ఎంతో ఉపయోగపడే ఈ మాస పత్రికను కొనసాగిస్తామన్నారు ఈ కార్యక్రమంలో గణిత అవధాని జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు హెచ్ .అరుణ శివప్రసాద్ పాఠశాల పూర్వ ప్రధాన ఉపాధ్యాయురాల లలిత, ఉపాధ్యాయులు అమరనాథ్ రెడ్డి, సంజీవి ,పిల్లారప్ప ,భారతి , ప్రేమ కృష్ణ, చిట్టిబాబు ,ధన శేఖర్ , రవీందర్ రెడ్డి, వేణు రెడ్డి , రమాదేవి , సుజాత,వాణి , అమీన్, సురేష్, సీమోన్ , వెంకటరమణ పాల్గొన్నారు.



వైసిపివి అసత్య ప్రచారాలు: మాజీ ఎమ్మెల్సీ


పజాశక్తి శాంతిపురం: రాష్ట్రంలో ప్రతి కార్యక్రమాన్ని రాజకీయం చేసి లబ్ధిపొందాలని వైసీపీ ప్రయత్నం చేస్తోందని, వైసిపి అసత్య ప్రచారాలు అని, కుట్రలతో ఉనికి కోసం విమర్శలు చేస్తోందని టిడిపి అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అధికారంలో ఉన్న ఐదు ఏళ్ల కనీసం పొలంలో అడుగుపెట్టని జగన్ ఇప్పుడు రైతుల కష్టాలు అంటూ డ్రామా మొదలు పెట్టాడన్నారు. నాడు పంట కాలువల్లో పూడికలు తీయని వాళ్లు ఇప్పుడు రైతుల సంక్షేమం గురించి మాట్లాడితే రైతులు నమ్మాలా? అన్నారు. రాష్ట్రంలో ఎరువుల విషయంలో వాస్తవాలు ప్రజలకు తెలుపుతూ ఎరువుల సరఫరా విషయంలో పలు చోట్ల సమస్యను గుర్తించిన ప్రభుత్వం తొలి రోజు నుంచి పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తోందన్నారు. మన రాష్ట్రంలో ఒక్క ఖరీఫ్ సీజన్ కే 6.91 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించారన్నారు. ఇది మొత్తం ఖరీఫ్ సీజన్ కు కేటాయించిందే అన్నారు. ఇప్పటి వరకూ రాష్ట్రంలోని రైతులు 6.11 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా వినియోగించారన్నారు. గత ఏడాది సెప్టెంబర్ 10వ తేదీ నాటికి మన రాష్ట్రంలో 5.06 లక్షల టన్నుల యూరియాను కొనుగోలు చేయగా .ఈ ఏడాది రైతులు ఇప్పటి వరకు 6.11 లక్షలు టన్నుల యూరియా కొనుగోలు చేశారని వీటి శాతం పెరిగడంతో ఈ పరిస్థిత ఏర్పడిందన్నారు. అసత్య ఆరోపణలతో వైసిపి ప్రజలను మోసం చేయాలని చూస్తోంది అన్నారు. కూటమి ప్రభుత్వం ఇప్పుడు రైతులకు అండగానే ఉంటుందన్నారు.

ఉద్యోగుల సమస్యలపై ఏపీటీఎఫ్ నిరసన

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిపై ఉద్యోగుల్లో చైతన్యం కలిగించడానికి ఎపిటిఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా వారం రోజులపాటు నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి జగదీష్, పి ప్రభాకర్ పేర్కొన్నారు. స్థానిక ఎపిటిఎఫ్ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం లో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 11 నుంచి 17 వరకు వివిధ రూపాల్లో నిరసనలు చేపడతామన్నారు.11 వ తేదీ నల్ల బ్యాడ్జి లతో నిరసన 12 తేదీ మండల కేంద్రాల్లో నిరసన ప్రదర్శన13 తేదీ ప్రజా ప్రతినిధులకు విజ్ఞాపన పత్రాలు సమర్పణ, 14 తేదీ పాత తాలూకా కేంద్రాల్లో నిరసన ప్రదర్శన, 15 వ తేదీ జిల్లా కేంద్రాలలో నిరసన ప్రదర్శన 16, 17 తేదీలలో సీఎం సిఎస్ లకు వాట్సాప్ మెసేజ్ ద్వారా వినతులు చేయనున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సబ్ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

పౌష్టిక ఆహారం పంపిణీ

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్‌ను మహతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శాలిని మాట్లాడుతూ గర్భిణు లు తప్పనిసరిగా ప్రతి నెలా ఆరోగ్య పరీక్షలు చేయిం చుకోవాలని, రక్తపరీక్షలు చేయించుకుని సమయా నికి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గర్భిణులు ఆకు కూరలు, పండ్లు, కూరగాయలు, గుడ్లు, చాపలు, పాలు వంటి పౌష్టికాహారం తీసుకోవడం వల్ల తల్లి, శిశువుల ఆరోగ్యం బాగుంటుందన్నారు. డిహెచ్‌ఓ సావిత్రి మాట్లాడుతూ రక్తహీనత కొరతలో వుంటే అందుబాటులో ఉండే పౌష్టికాహారం తీసుకోవా లని సూచించారు. మంచి ఆహారం, క్రమమైన వ్యాయామం గర్భిణుల ఆరోగ్యానికి తోడ్పడతా యని చెప్పారు. మాతా, శిశు సంరక్షణ ప్రాముఖ్య తను ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలని సూచించారు. మహతి ఫౌండేషన్ శాంతమ్మ మాట్లాడుతూ గర్భిణు లు మానసిక ప్రశాంత తతో, ఆధ్యాత్మిక దృష్టితో ముందుకు సాగితే ఆరోగ్యానికి మేలు జరుగుతుందని చెప్పారు. అనంతరం మహతి ఫౌండేషన్ చైర్మన్ సహకారంతో ఉచితంగా గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహతి ఫౌండేషన్ సభ్యులు, బైరెడ్డిపల్లి మండల కేంద్ర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



ద్రావిడ విశ్వవిద్యాలయంలో బిటెక్ కోర్సుకు అడ్మిషన్లు

ప్రజాశక్తి -గుడిపల్లి: ద్రావిడ విశ్వవిద్యాలయంలో 2025-26 సంవత్సరానికి సంబంధించి బిటెక్ కోర్సులలో మూడవ విడత ప్రవేశానికి అడ్మిషన్స్ నిర్వహిస్తున్నారు. ఏపీఈఏపీ సెట్ 2025 లో ఉత్తీర్ణత అభ్యర్థులు హెచ్‌టిటిపిఎస్: సెట్స్.ఎపిఎస్‌సిహెచ్‌ఇ.ఏపీ. జివోవి.ఇన్ పోర్టల్ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవటానికి గడువు తేది ఈ నెల 9వ తేదీ నుండి 11వ తేదీ వరకు, 2025-26 సంవత్సరానికి సంబంధించి పిజి (పోస్టు గ్రాడ్యుయేషన్) కోర్సులలో ప్రవేశానికి అడ్మిషన్స్ నిర్వహిస్తున్నామని అధికారులు తెలిపారు. ఏపిపిజి సెట్ - 2025లో ఉత్తీర్ణత పొందిన అభ్యర్థులు పోర్టల్ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవటానికి గడువు తేదీ ఈ నెల 8వ తేదీ నుండి 15వతేదీ లోపు అని తెలిపారు. 2025-26 సంవత్సరానికి సంబంధించి బిఎడ్ కోర్సులో మొదటి విడత ప్రవేశానికి అడ్మిషన్స్ నిర్వహిస్తున్నారు. ఏపీఇడి సెట్ -2025లో ఉత్తీర్ణత పొందిన అభ్యర్థులు పోర్టల్ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవటానికి చివరి ఈ నెల 9వ తేదీ నుండి12వ తేదీ అని తెలిపారు. విశ్వవిద్యాలయంలోని అత్యాధునిక సదుపాయాలు, హాస్టల్ వసతి వుందన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన అనుభవం కలిగిన అధ్యాపకుల ఆధ్వర్యంలో ఈ కోర్సులను అభ్యసించవచ్చన్నారు. ఆసక్తి కలిగి అర్హులైన విద్యార్థులు ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దీనికి సంబంధించిన సమాచారం కోసం విశ్వవిద్యాలయ వెబ్ సైట్ ను డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ద్రావిడవర్సిటీ.ఎసి.ఇన్ సందర్శిం చాలని సూచించారు. అభ్యర్థులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీన్, అకడమిక్ అఫైర్స్ ఆచార్య కె శ్యామల కోరారు.

క్రైం న్యూస్



పోలీసులు స్వాధీనం చేసుకున్న టపాకాయలు

రూ.4 లక్షల బాణాసంచా పట్టివేత

-వాహనం స్వాధీనం - ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : జిల్లా అంతటా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ అక్రమ రవాణాదారులకు చెక్ పెడుతున్నారు పోలీసులు. ఇందులో భాగంగా బుధవారం చిత్తూరు పట్టణంలో పెద్ద ఎత్తున తనిఖీలు చేపట్టిన 2 టౌన్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ నెట్టికంటయ్య ,చిత్తూరు సబ్-డివిజన్ డిఎస్‌పి టి సాయినాథ్ పర్యవేక్షణలో తన సిబ్బందితో కలిసి ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమతి లేకుండా రవాణా చేస్తున్న సుమారు 4 లక్షల రూపాయలు విలువైన బాణాసంచా సామగ్రితో కూడిన ఒక ఐచర్ వాహనాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం సాయంత్రం 4 గంటల సమయంలో, చెన్నై-బెంగళూరు జాతీయ రహదారి పై అక్రమ రవాణాపై నిఘా పెట్టిన చిత్తూరు 2 టౌన్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ నెట్టికంటయ్యకి అందిన సమాచారం మేరకు.. తమిళనాడులోని శివకాశి నుండి ఎటువంటి చట్టపరమైన లైసెన్సులు లేకుండా చిత్తూరు, తిరుపతి, శ్రీకాళహస్తి, నాయుడుపేట ప్రాంతాలకు తరలిస్తున్న టిఎన్ 25 సిహెచ్ 9673 నెంబరు కలిగిన ఐచర్ వాహనాన్ని జిల్లా పోలీస్ ట్రైనింగ్ కేంద్రం వద్ద సిబ్బందితో కలిసి అడ్డుకున్నారు. ఈ వాహనంలో సుమారు సుమారు 4 లక్షలు విలువ చేసే 70 బాణాసంచా బాక్సులు స్వాధీనం చేసుకున్నారు. బాణా సంచా అక్రమ రవాణాలో పాల్గొన్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఆపరేషన్‌లో హెచ్‌సిఎస్, సుధీర్, బాబు రెడ్డి, బాబు, పిసిఎస్ రాజేష్, సుబ్రహ్మణ్యం, హెచ్‌జిఎస్ బాషా, నాగరాజు పాల్గొన్నారు. నిందితులపై కేసులు బనాయించి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

టపాకాయల గోడౌన్‌లపై విజిలెన్స్ దాడులు

లక్షల విలువచేసే సరుకు స్వాధీనం

ప్రజాశక్తి -పుంగనూరు: పట్టణంలో అక్రమంగా నిల్వ ఉంచి టపాకాయల వ్యాపారం చేస్తున్నారని ఫిర్యాదులు రావడం తో చిత్తూరు విజిలెన్స్ అధికారులు, స్థానిక పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. సీజనల్ లైసెన్సులు తీసుకుని టపాకాయల నిల్వ ఉంచిన గోడౌన్‌లపై మంగళవారం విస్తృత దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో రాఘవేంద్ర, శ్రీధర్ గుప్తా, నందకుమార్ లకు సంబంధించి గోడౌన్లో తనిఖీలు చేసి ఉన్న సరుకులు స్వాధీనం చేసుకున్నారు. అక్రమ నిల్వలు ఉంచడం, వ్యాపారం చేయడం చట్టరీత్యా నేరమని వీరిపై కేసులు నమోదు చేస్తున్నట్లు అర్బన్ సీఐ సుబ్బరాయుడు తెలిపారు. స్వాధీనం చేసుకున్న సరుకు విలువ లెక్కలు వేయాల్సి ఉందని అనంతరం వివరాలు తెలుపుతామన్నారు. ఈ దాడులలో విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ సూర్య నారాయణ, ఎస్ఐ హరిప్రసాద్ పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం

ప్రజాశక్తి -బంగారుపాళ్యం:

వివాహిత అదృశ్యం కావడంతో కేసు నమోదు చేశామని సీఐ శ్రీనివాసులు తెలిపారు. వారికథనం మేరకు మండలంలోన కట్టప్ప గారి పల్లి పంచాయతీ ఎగువ ఎద్దులవారిపల్లి చెందిన 24 ఏళ్ల వయస్సు వున్న హేమచంద్ర భార్య శనివారం అమర రాజా పరిశ్రమలో నైట్ డ్యూటీకి అని వెళ్లి ఇంటికి తిరిగి రాలేదని తెలిపారు. భర్త, బంధువులు వెతికినా సంధ్య జాడ కనిపించలేదన్నారు. ఆమె భర్త హేమచంద్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈమెకు ఇద్దరు పిల్లలు ఉన్నారని, ఆచూకీ తెలిసినవారు బంగారుపాళ్యం సీఐ కత్తి శ్రీనివాసులు నెంబర్ 9440796736 కు తెలపాలన్నారు.

అంబోదరపల్లి దళితవాడలో ఘర్షణ

- రెండు వేర్వేరు కుటుంబాలు పరస్పర దాడి
- ఆరుగురికి గాయాలు

ప్రజాశక్తి - గంగాధర నెల్లూరు : మండలంలోని అంబోదరపల్లి దళితవాడలో వేర్వేరు రెండు కుటుంబాలు మంగళవారం ఘర్షణ పడ్డాయి. ఈ తగాదాలో ఆరుగురు వ్యక్తులు గాయాలపాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సీఐ శ్రీనివాసంతి కథనం మేరకు..మేరకు ఆంబోదరపల్లి దళితవాడకు చెందిన బాలకృష్ణ తో వారి బంధువులపై అదే దళితవాడకు చెందిన బాబు కుటుంబ సభ్యులు కలిసి పాత తగాదాలతో వాగ్వాదం పెరిగిపోయింది, దీంతో బాబు అనుచరులు ఉన్నట్టుండి బాలకృష్ణ తో పాటు వారి బంధువులపై దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో బాలకృష్ణ తీవ్రంగా గాయపడగా, మురుగన్, శశి, శోభ, వరదన్, నీలమ్మకు గాయాలయ్యాయి. గాయపడ్డవారిని మొదట తూగుంద్రం ఆసుపత్రి లో చికిత్సలు చేసి, వారికి మెరుగైన చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బాలకృష్ణ సమీప బంధువు వరదన్ ఫిర్యాదు మేరకు బాబు , కుటుంబ సభ్యులు ఎనిమిది మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గంగాధరనెల్లూరు నెల్లూరు సీఐ తెలిపారు.